ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

30.04.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఈరోజు జహీరాబాద్ లోని అల్లాదుర్గ్ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు.
2. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్ల కు పైగా గెలుచుకుంటే దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ - కాంగ్రెస్ పార్టీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తోందని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు.
3. ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించారు. ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోంది.
4. రాబోయే నాలుగు రోజుల్లో తెలంగాణ , కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరితో సహా దక్షిణ భారత దేశంలో వడగాల్పులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**CAMPAIGN TELANGANA**

తెలంగాణలో నిన్న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో అన్ని ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి . జహీరాబాద్ లోకసభ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఈరోజు ప్రసంగిస్తారు. గత నెలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత రాష్ట్రంలో మోదీ పర్యటించడం ఇది రెండో సారి. మరో సీనియర్ నేత అమిత్ షా రేపు హైదరాబాద్‌లో ప్రచారం నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా - ఖమ్మం, మహబూబాబాద్‌లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి, నిన్న నిజాంపేటలో రోడ్ షో నిర్వహించారు.

బిజెపి సీనియర్ నేతలపై కాంగ్రెస్ - తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజల అవసరాలను విస్మరిస్తోందని , అయితే బిజెపి వి కసిత్ భారత్ కోసం ప్రయత్నిస్తోందని జెపి నడ్డా అన్నారు.

**News on air**

**CAMPAIGNING FOR THIRD PHASE OF LOK SABHA**

లోక్ సభ ఎన్నికల మూడవ విడతలో ఉత్తరప్రదేశ్‌లోని 10 స్థానాలకు మే 7న పోలింగ్ జరుగుతుంది. ఈ దశ ఎన్నికల్లో బదౌన్ ముఖ్యమైన స్థానం కూడా ఉంది. ఎస్పీకి కంచుకోటగా భావించే ఈ సీటును 23 ఏళ్ల తర్వాత 2019 ఎన్నికల్లో బీజేపీ గెలుచుకుంది. ఈసారి బీజేపీ ప్రస్తుత ఎంపీ సంఘమిత్ర మౌర్య టిక్కెట్‌ను రద్దు చేసి , పార్టీ ప్రాంతీయ ఉపాధ్యక్షుడు దుర్విజయ్ సింగ్ షాక్యా ను అభ్యర్థిగా నిలిపింది. మరోవైపు , ఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివపాల్ సింగ్ యాదవ్ కుమారుడు – ఆదిత్య యాదవ్ ను ఇండి కూటమి - బరిలోకి దింపింది. బహుజన్ సమాజ్ పార్టీ షేఖుపూర్ మాజీ ఎమ్మెల్యే ము స్లీం ఖాన్ ను తమ అభ్యర్థిగా ఎంపిక చేసింది. వీరితో పాటు పోటీలో ముగ్గురు మహిళలు సహా మరో ఎనిమిది మంది అభ్యర్థులు ఉన్నారని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు.

**News on air**

**GUWAHATI-AMIT SHAH**

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్ల కు పైగా గెలుచుకుంటే దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ - కాంగ్రెస్ పార్టీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తోందని బీజేపీ సీనియర్ నేత , కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈరోజు గౌహతిలో విలేకరులతో మాట్లాడుతూ అమిత్ షా... ఈ వాదనలు నిరాధారమైనవని అన్నారు. షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు బిజెపి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

**NSD**

**TELANGANA-FAKE VIDEO**

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ , ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ కేంద్ర

హోంమంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా చేసిన ఫేక్ వీడియో ప్రచారంతో సంబంధం లేని నలుగురు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఢిల్లీ పోలీసులు నిన్న హైదరాబాద్‌లోని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం , గాంధీభవన్‌కు వచ్చి లీగల్ సెల్ చైర్మన్ రాంచంద్రారెడ్డికి నోటీసులు జారీ చేశారు. న్యూఢిల్లీలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి చెందిన ఇద్దరు అధికారులు ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె సతీష్ , పార్టీ అధికార ప్రతినిధి అస్మా తస్లీమ్ , కార్యదర్శి శివకుమార్ అంబాలా, నవీన్‌లకు నోటీసులు జారీ చేశారు. దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న షా 'డాక్టర్' వీడియోకు సంబంధించి ఢిల్లీ పోలీసులు తనకు నోటీసులు జారీ చేసినందుకు భయపడబోనని చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలోని సేడం వద్ద జరిగిన ర్యాలీలో ఆయన మాట్లా డుతూ ఆయన బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఢిల్లీ పోలీసుల వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.

**NSD**

**EVM-CANDIDATES:**

రాష్ట్రంలోని పలు లోక్ సభ స్థానాలలో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవటంతో దాదాపు అన్ని స్థానాలలో అదనపు బ్యాలట్ యూనిట్లను అమర్చవలసి రావటంతో అధికారులు అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలోని 7 లోక్ సభ నియోజకవర్గాలలో ప్రతి పోలింగు కేంద్రంలో మూడు బ్యాలట్ యూనిట్లు చొప్పున అమర్చవలసి వస్తుంది. మరో 9 స్థానాలలో ప్రతి పోలింగు కేంద్రంలో రెండేసి బ్యాలట్ ప్యానెళ్ళను ఉపయోగించాల్సి వస్తుంది. నోటా సహా 16 మంది పేర్లను మాత్రం ఒక బ్యాలట్ యూనిట్ పై ప్రదర్శించే అవకాశం ఉంది. దీంతో ఒక్క ఆదిలాబాద్ లోక్ సభ స్థానంలోని అన్ని పోలింగు కేంద్రాలలో ఒక్క బ్యాలట్ యూనిట్ ను మాత్రం ఉపయోగిస్తారు. కాగా నామినేషన్ల ఉపసంహరణ కోసం గడువు నిన్నటితో ముగియటంతో మొత్తం 525 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కనిష్టంగా 12 మంది అభ్యర్థులు ఆదిలాబాద్ లో , గరిష్టంగా సికింద్రాబాద్ లో 45 మంది అభ్యర్థులు పోటీలో

ఉన్నారు. అలాగే , 5 లోక్ సభ స్థానాలలో 40 మంది పైగా అభ్యర్థులు పోటీలో ఉండగా , నాలుగు స్థానాలలో 30 నుంచి 40 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక ఐదు స్థానాలలో 20 నుంచి 30 మంది, మూడు స్థానాలలో మాత్రం 20 కన్నా తక్కువమంది అభ్యర్థులూ పోటీలో ఉన్నారు.

**------MSL**

**RE-POLLING**

ఔటర్ మణిపూర్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఆరు పోలింగ్ పోలింద్ కేంద్రాలలో ఈరోజు రీపోలింగ్ కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉక్రుల్ జిల్లాలోని 5 పోలింగ్ కేంద్రాల్లోను, సేనాపతి లోని ఒక్క పోలింగ్ కేంద్రంలోను ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రీ పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 26న ఈ పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్ ను రద్దు చేస్తు భారత ఎన్నికల సంఘం రీ పోలింగ్ కు ఆదేశాలు జారీ చేసింది.

**News on air**

**CHHATTISGARH MAOISTS KILLED**

ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. నారాయణపూర్ జిల్లా అబుజ్మద్ అడవుల్లో ఈ ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలందించిన సమాచారం మేరకు - జిల్లా రిజర్వ్ గార్డ్, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందా లను ఆ ప్రాంతానికి పంపించారు. అడవుల్లో భద్రతా బలగాలకు , మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు కొనసాగుతున్నాయి. భద్రతా బలగాలు అడవుల్లో ముమ్మరంగా గాలింపు జరుపుతున్నాయి.

**NSD**

**HEAT WAVE:**

రాబోయే నాలుగు రోజుల్లో తెలంగాణ , కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరితో సహా దక్షిణ భారతదేశంలో వడగాల్పులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది . పశ్చిమ

బెంగాల్, సిక్కిం, గుజరాత్‌లలో కూడా రేపటి వరకు వేడిగాలులు కొనసాగుతాయి. ఒడిశా, బీహార్‌లో ఈరోజు, రేపు తీవ్ర వేడిగాలుల పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. వచ్చే నెల 3వ తేదీ వరకు అస్సాం, త్రిపుర, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరిలలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని పేర్కొంది. రానున్న 4 నుంచి 5 రోజుల్లో తూర్పు భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణ శాఖ సూచించింది. రానున్న ఐదు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో వర్షాలు, మంచు కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలిపింది.

NEWS ON AIR

## CAMPAIGN

In Telangana, all major parties have intensified their campaign to woo voters following closure of withdrawal of nominations yesterday. Prime Minister and BJP senior leader Narendra Modi will be addressing a poll rally at Alladurg in Zaheerabad Lok Sabha constituency today. This is Mr. Modi's second meeting in the state after the poll schedule was released last month. BJP leaders informed that another senior leader Amit Shah will be campaigning in Hyderabad tomorrow. BJP President J P Nadda campaigned in support of party candidates in Khammam, Mahabubabad and held a road show at Nizampet yesterday. He alleged that Congress is spreading fake information out of frustration against BJP and its senior leaders. He said that Congress is consistently ignoring the needs of people whereas BJP is striving for a Viksit Bharat.

## CAMPAIGNING FOR THIRD PHASE OF LOK SABHA

In the third phase of Lok Sabha elections, polling is to be held on 10 seats of Uttar Pradesh on May 7th. This phase also includes the important seat of Badaun. This seat, considered to be the stronghold of SP, was won by BJP in the 2019 elections after 23 years. This time BJP has cancelled the ticket of the current MP Sanghmitra Maurya and made the party's regional vice-president Durvijay Singh Shakya the candidate. On the other hand, Aditya Yadav, son of SP's national general secretary Shivpal Singh Yadav, has been fielded by I.N.D.I. Alliance. Bahujan Samaj Party has made Muslim Khan, former MLA of Shekhupur as its candidate. Akashvani's